

65.601 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 65.601 టీఎంసీలు ఉన్నాయి. 1,573 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్ డెల్టాకు 3,320, ఉత్తర కాలువకు 730, దక్షిణకాలువకు 320, కండలేరుకు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.58,930
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,264
3 శాతం జీఎస్టీతో	రూ.5,422
నవర (8 గ్రా)	రూ.43,376

వాతావరణం

గరిష్టం/కనిష్టం
31.9 /22.5

జిల్లా వ్యాప్తంగా ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోతగా ఉంటుంది. గాలిలో తేమ 66 శాతం ఉంది.

ధాన్యం కొనుగోళ్లకు భరోసా



ప్రతి గింజ ఆర్బీకేల ద్వారా కొనుగోలుకు ప్రణాళిక



కూలీల ద్వారా ధాన్యం లోడింగ్ చేస్తున్న రైతులు (ఫైల్)

అరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. రైతులపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా అదనపు ప్రయోజనాలను కల్పిస్తోంది. పండిన ప్రతి గింజను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు చేపట్టింది. దళారులకు, మిల్లర్లకు విక్రయించుకోకుండా నేరుగా ఆర్బీకేల్లోనే అమ్ముకునే విధంగా రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

- తొలివిడతగా జిల్లాలోని 29 మండలాల్లో ఉన్న 124 ఆర్బీకేల్లో పీపీసీలు
- రైతులకు ఉచితంగా గోనె సంచుల సరఫరా
- కూలీలు, రవాణా ఖర్చులు నేరుగా రైతు బ్యాంకులోనే జమ
- ఆర్బీకేల పరిధిలో ఆయా శాఖల ప్రచారం

ధాన్యం రవాణా, హమాలీ ధరలు



గోనె సంచులు (40 కేజీలు)	- ఉచితం
రైతులే ఏర్పాటు చేసుకుంటే బస్తాకు	- రూ.3.39
లేబర్ చార్జీలు (హమాలీ, క్వింటాల్‌కు)	- రూ.25
రవాణా చార్జీలు	- దూరాన్ని బట్టి
ధాన్యం మద్దతు ధర కామన్ రకం (40 కేజీలు)	- రూ.816
ఏ గ్రేడ్ రకం (40 కేజీలు)	- రూ.824

పొదలకూరు: ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. రైతులకు మద్దతు ధర లభించాలనే సంకల్పంతో ప్రతీ సీజన్‌లో చర్యలు చేపడుతోంది. అయితే అంచనాలకు మించి ధాన్యం దిగుబడులు పెరగడంతో కొనుగోళ్లలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ మార్పులు చేపడుతున్నా.. కొన్ని సందర్భాల్లో రైతులు దళారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితులకు శాశ్వతంగా చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ఆర్బీకే పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రతి గింజను ఆర్బీకేల ద్వారానే కొనుగోలు చేయాలని సంకల్పించింది.

జిల్లాలో రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు వైఎస్సార్ రైతుభరోసా కేంద్రాలను ఎంపిక చేశారు. తొలి విడతగా ముందుగా ధాన్యం దిగుబడి అయ్యే ఆర్బీకేల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యాన్ని ఆర్బీకేల్లోనే విక్రయించాలని చుట్టు పక్కల గ్రామాల రైతులకు తహసీల్దార్, పౌర సరఫరాశాఖ డిప్యూటీ తహసీల్దార్, వ్యవసాయాధికారి కలిసి అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జేసీ ఆదేశాల మేరకు సదస్సుల షెడ్యూల్‌ను నిర్ణయించారు. ఒకసారి ఆర్బీకేల వద్ద ధాన్యం తేమ శాతం, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాత మిల్లు యజమానులు కొర్రీలు పెట్టేందుకు వీలులేకుండా మిల్లు వద్ద కస్టోడియన్ అధికారిని నియమిస్తున్నారు. మండలస్థాయి అధికారులు కూడా మిల్లుల యజమానులతో చర్చించడం వల్ల రైతు మిల్లు వద్దకు వెళ్లే పనిలేకుండా పోతుంది.

ప్రభుత్వమే ఖర్చులు భరించి కొనుగోళ్లు

పారదర్శకంగా కొనుగోళ్లు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఉచితంగా గోతాల పంపిణీతో పాటు రవాణా చార్జీలను ప్రభుత్వమే చెల్లిస్తోంది. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో గోనె సంచులు, లేబర్, రవాణా చార్జీలతో కలిపి రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయనుంది. ఆర్బీకేల్లోని సిబ్బంది సహకారంతో వ్యవసాయ, పౌరసరఫరాలశాఖల సంయుక్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించే చర్యలు తీసుకుంటున్నాయి. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. రైతులు మొబైల్ యాప్‌లో గోతాలు, లేబర్, రవాణా నమోదు చేస్తే అధికారులు కల్లాల వద్దకే వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు. రైతులు మద్దతు ధరకు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ధాన్యం బిల్లుల నుంచి రవాణా, లేబర్ ఇతర చార్జీలను సైతం 21 రోజుల్లోనే జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో రైతులు తమ బ్యాంక్ ఖాతాలకు సంబంధించి సాంకేతిక లోపాలు లేకుండా ఆధార్, బ్యాంకు పాసుపుస్తకాలను ఆర్బీకేల్లో అందజేయాల్సి ఉంటుంది. ప్రతి రైతు విధిగా వ్యవసాయశాఖ ద్వారా పంట నమోదును చేయించుకుని ఉండాలి. లేదంటే కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం ఉండదు.

మద్దతు ధర లభిస్తుంది



కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మంచి పరిణామం. ఇందువల్ల దళారులు సైతం గిట్టుబాటు ధరను అందించేందుకు అవకాశం కలుగుతుంది. మా గ్రామ ఆర్బీకే కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని నగదు త్వరితగతిన జమచేయిస్తే రైతులు గింజ కూడా దళారీలకు అమ్మే పరిస్థితి ఉండదు.

– కే రమణారెడ్డి, రైతు, మహ్మదాపురం, పొదలకూరు మండలం

రైతులకు ప్రయోజనం



ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కింది స్థాయి సిబ్బంది సక్రమంగా పనిచేస్తే రైతులు దళారులకు ధాన్యం అమ్మే పరిస్థితి ఉండదు. సాంకేతిక లోపాలు ఏర్పడితే వెంటనే అధికారులు చొరవ తీసుకుని పరిష్కరించాలి. ధాన్యం కొనుగోలు విషయంలో ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతోంది.

– సీహెచ్ రమేష్, రైతు, నావూరుపల్లి

ముందుగా రైతులకు అవగాహన



ఆర్బీకేల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ముందుగా ఆర్బీకేల పరిధిలోని రైతులకు ధాన్యం విక్రయాలపై, ప్రభుత్వం కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్నాం. తహసీల్దార్, సీఎస్ డీటీ, ఏఓ సంయుక్తంగా సదస్సులకు హాజరు అవుతున్నారు. రైతులకు సందేహాలు ఉంటే నివృత్తి చేస్తాం. సాంకేతిక లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుతాం.

– ఐఎస్ ప్రసాద్, తహసీల్దార్, పొదలకూరు

న్యూస్‌రీల్

మేకపాటికి మంత్రి కాకాణి పరామర్శ



ఎమ్మెల్యే మేకపాటిని పరామర్శించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి ఇటీవల చెన్నై అపోలో ఆస్పత్రిలో గుండెకు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో శనివారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి కూడా ఎమ్మెల్యేను పరామర్శించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంధ్రా బాలగురవారెడ్డి, ఏనుగు వెంకటేశ్వరరెడ్డి, తేజారెడ్డి, మద్దూరి చిన్నికృష్ణ, జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, అక్కి భాస్కర్‌రెడ్డి, అక్కుల్‌రెడ్డి, ముర్తుజాహుస్సేన్, గడియాళ్ళి ఎస్దాని తదితరులు మేకపాటిని పరామర్శించారు.

జిల్లా స్థాయి చెస్ క్రీడా పోటీలు నేడు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి చెస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తుకూరురోడ్డు పార్థసారథినగర్‌లోని సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.10 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఇతర వివరాల కోసం 91218 04164 నంబరులో సంప్రదించాలన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారిగా గంగాభవాని



నెల్లూరు (టౌన్): జిల్లా విద్యాశాఖాధికారిగా ఆర్ ఎస్ గంగాభవాని నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. గంగాభవాని ఏలూరు డీఈఓగా పని చేస్తూ బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆమె రెండు నెలలుగా పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. ఇక్కడ డీఈఓగా పనిచేస్తున్న పి.రమేష్‌ను ప్రకాశం జిల్లా డీఈఓగా బదిలీ చేశారు. ఐటీడీఏ పాడేరు డీఈఓ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌చార్జి డీఈఓగా పనిచేస్తున్న డాక్టర్ పి.రమేష్‌ను పల్లిపాడు డైట్ ప్రిన్సిపల్‌గా బదిలీ చేశారు. ఆయన గతంలో నగరంలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్‌గా పని చేశారు. పదోన్నతిపై డీఈఓగా పాడేరు ఐటీడీఏకు వెళ్లారు. గంగాభావాని ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

వైఎస్సార్ జలకళ బోర్లు



కనుపర్తి నిమ్మతోటలో బోరు నిర్మాణం

పొదలకూరు: వైఎస్సార్ జలకళ పథకం కింద మండలంలో కనుపర్తి, తోడేరు గ్రామాల్లో నిమ్మతోటల్లో బోర్లు వేస్తున్నారు. నీటి లభ్యత కోసం బోర్లు వేసుకోలేని చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలు చేస్తోంది. కనుపర్తి గ్రామానికి 20 బోర్లు మంజూరు కాగా శనివారం బోర్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. తోడేరుకు 17 బోర్లు మంజూరైతే ఇప్పటికే 7 బోర్ల నిర్మాణం చేపట్టారు. కనుపర్తిలో సర్పంచ్ అట్లా వేణుగోపాల్‌రెడ్డి బోర్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఏ వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలు

నెల్లూరు(క్రైమ్): జిల్లాలో మిస్సింగ్ కేసుల ఛేదనే లక్ష్యంగా ఎస్పీ సీహెచ్ విజయారావు చర్యలు చేపట్టారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డీఎస్పీలను ఆదేశించారు. ఇప్పటికే అందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించి డీఎస్పీలకు పంపారు. ప్రతి బృందంలో ఇద్దరు మగ, ఒక మహిళా సిబ్బంది ఉంటారు. వీరు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే విచారణ చేపట్టి, సాంకేతిక బృందంతో కలిసి గాలింపు చర్యలు చేపడతారు. అన్ని కోణాల్లో గాలించి త్వరితగతిన తప్పిపోయిన వారిని గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించాలి. ఎన్ని కేసుల నమోదయ్యాయి? ఎన్ని విచారణ సాగుతోంది? ఎంత మందిని సంరక్షించారు.. ఇలా అన్ని వివరాలను ప్రతి రోజు ఉన్నతాధికారులకు తెలియజేయాలి. ఈ బృందాలన్నీ అడ్మిన్ ఏఎస్పీ పర్యవేక్షణలో పనిచేయనున్నాయి. ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీలు శనివారం తమ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో ప్రత్యేక బృందాల ఏర్పాటు జరుగుతోంది.

ఇద్దరు ఎస్‌ఐలకు పోస్టింగ్‌లు

నెల్లూరు (క్రైమ్): జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఎస్‌ఐలు షేక్ సుభాని, ఎం. ఉమాశంకర్‌కు సీసీఎస్‌లో పోస్టింగ్‌లు కల్పిస్తూ ఎస్పీ సీహెచ్ విజయారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. పోస్టింగ్‌లు పొందిన వారు వెంటనే విధుల్లో చేరాలని సూచించారు.

చీటింగ్ కేసు నమోదు

నెల్లూరు (క్రైమ్): రూ.లక్షల్లో నగదు తీసుకుని ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా వ్యక్తిని మోసగించిన వారిపై వేదాయపాళెం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. మాగుంట లేఅవుట్‌కు చెందిన రొయ్యల వ్యాపారి ఎ.జనార్దన్‌కు కొండాయపాళెంకు చెందిన వెంకటరమణయ్య దంపతులతో పరిచయం ఉంది. అయితే కొండాయపాళెం గ్రీన్ ఫీల్డ్స్ హోంలోని తమ ఫ్లాట్‌ను రూ.60 లక్షలకు అమ్ముతామని జనార్దన్‌కు చెప్పారు. దీంతో జనార్దన్ పలు దఫాలుగా వారికి రూ. 50 లక్షలు చెల్లించాడు. మిగిలిన నగదును ఫ్లాట్ రిజిస్ట్రేషన్ రోజు చెల్లిస్తానని మధ్యవర్తుల సమక్షంలో అగ్రిమెంట్ రాసుకున్నారు. వెంకటరమణయ్య దంపతులు నెలలు గడుస్తున్నా ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేయడంతో బాధితుడు ఇటీవల వారిని గట్టిగా నిలదీయగా రిజిస్ట్రేషన్ చేసేది లేదని, ఎక్కువ మాట్లాడితే మనుషులను పెట్టి కొట్టిస్తామని బెదిరించారు. దీంతో బాధితుడు శనివారం వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులపై చీటింగ్ కేసు నమోదు చేశారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి



ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచిన హెచ్‌సీ రాజయ్యకు బహుమతి అందజేస్తున్న ఎస్పీ విజయారావు

- ఎస్పీ విజయారావు

నెల్లూరు (క్రైమ్): క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఎస్పీ సీహెచ్ విజయారావు ఏఆర్ సిబ్బందికి పిలుపునిచ్చారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం జిల్లా సాయుధ బలగాల వార్షిక సమీకరణ ముగింపు (డీ మొబలైజేషన్) కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. తొలుత సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. పోలీసుశాఖలో ఏఆర్ సిబ్బంది పాత్ర విశిష్టమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా బందోబస్తులు, పండగలు, ఊరేగింపులు, అల్లర్ల కట్టడిలో ఏఆర్ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. సిబ్బంది మానసిక, శారీరక దృఢత్వాన్ని, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉద్యోగ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అప్పుడే రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహించగలమన్నారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. అనంతరం ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ రాజయ్య, కానిస్టేబుల్స్ కె.మునిదీప్, సీహెచ్ నరసింహులు, నీట్‌టర్నవుట్ ఉన్న సిబ్బందిని ఎస్పీ అభినందించి, బహుమతులు ప్రదానం చేశారు. కవాతును అద్భుతంగా చేసిన అడ్మిన్ ఆర్‌ఐ శ్రీనివాసులురెడ్డి, ఏఆర్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

మహిళా ఏఎస్‌ఎస్ టీం ఏర్పాటు

మునుపెన్నడూ లేని విధంగా 10 మంది ఏఆర్ మహిళా కానిస్టేబుల్స్‌తో ఏఎస్‌ఎస్ టీంను ఏర్పాటు చేశారు. వీరు స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి విధులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్, క్రైమ్, ఏఆర్ ఏఎస్పీలు డి.హిమవతి, ప్రసాద్, జే. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ గాంధీ, ఆర్‌ఐలు అంకమరావు, శ్రీనివాసులురెడ్డి, మౌలుద్దీన్, పోల్‌రాజు, లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశపరీక్ష

మర్రిపాడు: మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం నిర్వహించిన 9వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 2023–24 విద్యాసంవత్సరానికి గానూ 9వ తరగతిలోని ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించగా, 727 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రవేశ పరీక్షకు 311 మంది విద్యార్థులు హాజరయ్యారని, 416 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. తహసీల్దార్ హేమంత్‌కుమార్ పరీక్షల పరిశీలకుడిగా వ్యవహరించారు. ఎస్సై విశ్వనాథరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాజీమార్గంతో సత్వర న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని
- జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజే 14,024 కేసుల పరిష్కారం
- కక్షిదారులకు రూ.6,42,13,842 అందజేత



లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని

నెల్లూరు (లీగల్): కోర్టుకు వచ్చి రాజీ చేసుకోదగిన కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకుంటే కక్షిదారులు సత్వరన్యాయం పొందవచ్చు నని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సి.యామిని అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ భవనంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కోర్టుల న్యాయమూర్తులు, బ్యాంకు, ఇన్సూరెన్స్, మున్సిపల్, పోలీస్, విద్యుత్‌శాఖలకు చెందిన అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

14,024 కేసుల పరిష్కారం

జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో 14,024 సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద, విద్యుత్‌చౌర్యం తదితర కేసులు పరిష్కరించారు. కక్షిదారులకు రూ. 6,42,13,842 చెల్లించారు.

నగరంలో ఏడు బెంచ్‌ల ఏర్పాటు

నెల్లూరు నగరంలోని వివిధ కోర్టుల కేసులకు సంబంధించి ఏడు బెంచ్‌లను ఏర్పాటు చేసి న్యాయమూర్తులు సి.సత్యవాణి, కేపీ బాలాజీ, కేపీ సాయిరాం, ఈ.ప్రసూన, టి.భాస్కర్, ఎన్.లావణ్య, టి.సుయోధన్ ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించి 5,105 కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులనాయక్ పర్యవేక్షించారు.

భార్యపై హత్యాయత్నం

నెల్లూరు (క్రైమ్): అనుమానంతో భార్యపై ఓ భర్త హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకూరుపేట మానేటిపాళెం గ్రామానికి చెందిన శీనయ్య, పార్వతి దంపతులు. పార్వతి నెల్లూరు బృందావనంలోని అమరాన్ బ్యాటరీ షాపులో కూలి పనులు చేస్తోంది. రోజూ తన గ్రామం నుంచి షాపునకు వచ్చి వెళ్లేది. కొంతకాలంగా ఆమెపై భర్త అనుమానం పెంచుకున్నాడు. శుక్రవారం ఆమెను వెంబడించి షాపు వద్దకు రాగానే చాకుతో వీపుపై పొడిచి కాళ్లు చేతులతో తన్నాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు శనివారం బాధితురాలు సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు.

తల్లీ వెంగమాంబ.. కరుణించు



వెంగమాంబ దంపతుల ఉత్సవమూర్తులను సముద్ర స్నానానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న నిర్వాహకులు

- సముద్ర స్నాన ఉత్సవం ప్రారంభం

దుత్తలూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని నర్రవాడ వెంగమాంబ పేరంటాలు సముద్ర స్నాన ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి మూడు సంవత్సరాలకోసారి ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి నర్రవాడలోని వీధుల్లో అమ్మవారికి గ్రామోత్సవం జరిపారు. శనివారం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి ఊరేగింపు బాణ సంచా పేలుళ్లు, మంగళవాయిద్యాల నడుమ కొనసాగింది. దుత్తలూరు నుంచి బయలుదేరగా, కలిగిరి, జలదంకి మండలాల మీదుగా రాత్రికి కావలిలోని శివాలయం వద్దకు చేరుకుంటుందని ఈఓ ఉషశ్రీ తెలిపారు. ఆదివారం ఉదయం వెంగమాంబ దంపతులకు సముద్ర స్నాన ఉత్సవం నిర్వహిస్తామన్నారు. పలువురు దాతలు ఉచిత వాహనాలు ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. తల్లీ వెంగమాంబ.. కరుణించు అని వేడుకున్నారు. కావలి వరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఊరేగింపు జరిగేందుకు ఉదయగిరి సీఐ గిరిబాబు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

1,240 విద్యుత్ చౌర్యం కేసుల రాజీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నెల్లూరు నగరంలోని జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. విద్యుత్ చౌర్యంపై నమోదైన 1,240 కేసులను రాజీ చేశారు. చౌర్యానికి పాల్పడిన వారితో అధికారులు పదిరోజుల నుంచి రాజీ ప్రక్రియ నిర్వహించారు. ఈక్రమంలో లోక్‌అదాలత్ కార్యక్రమంలో 1,240 కేసులు పరిష్కారానికి నోచుకున్నాయి. జరిమానా కింద రూ.17.13 లక్షలను వసూలు చేశారు. పెద్దసంఖ్యలో కేసులను రాజీ కుదిర్చేందుకు కృషి చేసిన జిల్లా అడిషనల్ జడ్జి సత్యవాణి, జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ శ్రీనివాసనాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ భానునాయక్, విద్యుత్ విజిలెన్స్, యాంటీ పవర్ తెఫ్ట్ స్క్వాడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, విద్యుత్ విజిలెన్స్ కానిస్టేబుల్ మధుసూదన్, సిబ్బందిని జిల్లా జడ్జి యామిని అభినందించారు.

గాడితప్పిన పోలీస్ అధికారి

- మాయమాటలతో మహిళా ఉద్యోగిని ట్రాప్
- పోలీస్ బాస్‌కు మహిళ కుటుంబసభ్యుల ఫిర్యాదు
- కొనసాగుతున్న విచారణ

నెల్లూరు(క్రైమ్): ఓ పోలీసు అధికారి గాడి తప్పాడు. మాయమాటలతో మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశాడు. ఈ వ్యవహారం సదరు మహిళ ఇంట్లో సమస్యలు తెచ్చి పెట్టింది. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదుతో ఆ అధికారిపై విచారణ జరుగుతోంది. సేకరించిన సమాచారం మేరకు.. జిల్లా పోలీస్ శాఖలోని ఓ విభాగంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి మాయమాటలు చెప్పి కింది స్థాయి మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశాడు. ఆమెతో సన్నిహితంగా మెలగసాగాడు. గమనించిన పలువురు సహచరులు ఇది మంచిపద్ధతి కాదని చెప్పినా ఆ అధికారి పట్టించుకోలేదు. ఈ వ్యవహారం ఉద్యోగిని కుటుంబానికి తెలిసింది. దీంతో ఆమె కుటుంబంలో సమస్యలు మొదలయ్యాయి. ఒక దశలో కుటుంబం చిన్నాభిన్నమయ్యే పరిస్థితి నెలకొంది. సదరు ఉద్యోగిని వైవాహిక జీవితం చిక్కుల్లో పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబసభ్యులు జిల్లా పోలీసు బాస్‌కు విషయాన్ని చెప్పినట్లు సమాచారం. సదరు అధికారిపై చర్యలు తీసుకుని పరిస్థితులను చక్కదిద్దాలని అభ్యర్థించినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఆగ్రహించిన ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఏఎస్పీ స్థాయి అధికారిని ఆదేశించినట్లు సమాచారం. విచారణాధికారి బాధిత కుటుంబసభ్యులు, ఇన్‌స్పెక్టర్‌స్థాయి అధికారితోపాటు పలువుర్ని విచారించి నివేదికను తయారు చేస్తున్నారు. త్వరలో నివేదికను ఉన్నతాధికారులకు ఇవ్వనున్నట్లు తెలిసింది. నివేదిక ఆధారంగా గాడితప్పిన సదరు పోలీస్ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారం జిల్లా పోలీస్ శాఖలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఓ యువతిని మోసగించిన ఘటనలో పోలీసు అధికారిపై డీఎస్పీ స్థాయి అధికారి విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. ఆయనపై సైతం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

కలెక్టరేట్ స్టోర్‌రూంలో అగ్నిప్రమాదం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది



కాలిపోయిన పాత సామగ్రి

- బూడిదైన పాత కుర్చీలు, బల్లలు
- విలువైన వస్తువుల్లేవని అధికారుల ప్రకటన

నెల్లూరు(అర్బన్): నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయం వెనుక వైపునున్న పాత స్టోర్‌రూంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. దీంతో అక్కడి వారు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అలాగే విషయం తెలుసుకున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఇతర అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేశారు. వాడుకలో లేని కుర్చీలు, బల్లలతోపాటు పాత ఓటర్ లిస్టులు, దరఖాస్తులు కాలిబూడిదయ్యాయి. అధికారులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఒకవేళ కలెక్టరేట్ భవనానికి కూడా మంటలు వ్యాపించి ఉంటే ఊహించని నష్టం జరిగి ఉండేది. అగ్నిప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై విచారణ చేస్తున్నారు.

విలువైన రికార్డుల్లేవు

కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు డీఆర్వో మాట్లాడుతూ స్టోర్‌రూంలో వినియోగంలో లేని ఫర్నీచర్ కాలిపోయిందన్నారు. విలువైన వస్తువులు, రికార్డులు లేవన్నారు. ఎలాంటి నష్టం వాటిల్లలేదని ప్రకటించారు.

షేర్ మార్కెట్‌పై అవగాహన సదస్సు నేడు

మదనపల్లి: షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల అంశంపై నాగసతీష్, వెల్త్ బిల్డర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ పక్కన హోటల్ యష్ పార్క్ హోటల్లో ఉదయం 10, మధ్యాహ్నం 3, సాయంత్రం 7 గంటలకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఫైనాన్షియల్ అడ్వైజర్ కృష్ణకైలాస్ శనివారం తెలిపారు. షేర్ మార్కెట్ గురించి తెలుసుకుని పెట్టుబడులు ఎలా పెట్టాలి? భవిష్యత్ అవసరాలకు ఎలా ఇన్వెస్ట్ చేస్తే లాభాలు పొందవచ్చు అనే అంశాలపై వివరిస్తామని ఆయన తెలియజేశారు. ఆర్థిక రంగంలో నిపుణుల ద్వారా తెలుసుకుని న్యాయపరంగా ఆదాయాన్ని పెంచుకోవచ్చనే అంశాలపై చర్చిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 70328 04888, 70328 05888 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మృతుడు తెలంగాణ వాసి

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట గ్రామ సమీపంలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించిన విషయం తెలిసిందే. మృతుడిని తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా ముకరంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ వాజిద్‌గా గుర్తించామని ఏఎస్‌పేట ఎస్సై నరేష్ శనివారం తెలిపారు. వాజిద్‌కు అనారోగ్యంగా ఉండటంతో ఏఎస్‌పేటకు వచ్చాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలియజేశారు.


హోరాహోరీగా కబడ్డీ పోటీలు



పోటీలో తలపడుతున్న నెల్లూరు - చిత్తూరు జట్లు

కోవూరు: రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలు కోవూరులో హోరాహోరీగా జరుగుతున్నాయి. శనివారం నెల్లూరు – చిత్తూరు జట్ల మధ్య పోటీ జరిగింది. ఇందులో నెల్లూరు జట్టు 27 పాయింట్ల తేడాతో గెలిచింది. అనంతరం ప్రకాశం, వెస్ట్ గోదావరి మధ్య పోటీ జరిగింది. ఇందులో ప్రకాశం జట్టు 35 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. పోటీలను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీర్ల అంకయ్య, బోర్డు కన్వీనర్ కె.బాలు పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రంగారావు, రామచంద్ర, లవకుమార్, సీఏ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.57
సన్నవి	: రూ.45
పండ్లు	: రూ.20

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: 112
లేయర్ (లైవ్)	: 75
బ్రాయిలర్ చికెన్	: 200
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 220
లేయర్ చికెన్	: 128



శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము
పెంచలకోన క్షేత్రము, రాపూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
Email :eo.penchalakona@gmail.com.
PH: No.08621-221604, Cell: 9491000737

ప్రకటన నెం.04/2023 తేది: 09-02-2023

ఇ-టెండరు / సీల్డ్ టెండరు / బహిరంగవేలం ప్రకటన 2వ పర్యాయం

పై దేవస్థానమునకు సంబంధించి ఈ క్రింది వివరించిన హక్కులు లీజుకు ఇచ్చుటకు తేది.24-02-2023న ఉదయం గం॥ 11.30లకు ఇ-టెండరు కమ్ సీల్డ్ టెండరు/ బహిరంగ వేలము జరుపబడును.

వ.నెం.	ఐటము పేరు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	టెంకాయలు మరియు పూజా ద్రవ్యములు అమ్ముకొను లైసెన్సు		రూ.5,00,000/-
2.	3 ఆలయములు నందు కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు		రూ.5,00,000/-
3.	టోల్‌గేటు నందు రుసుము వసూలు చేసుకొను లైసెన్సు		రూ.5,00,000/-
4.	భక్తులచే సమర్పించబడిన వస్త్రములు సేకరించుకొను లైసెన్సు	01-04-2023 నుండి	రూ.3,00,000/-
5.	చెప్పులు భద్రపరచు లైసెన్సు	31-03-2024	రూ.25,000/-
6.	పుష్పములు విక్రయించుకొను లైసెన్సు	వరకు అనగా	రూ.2,00,000/-
7.	స్టేషనరీ సరఫరా చేయుట	1సంవత్సరము	రూ.5,000/-
8.	ప్రింటింగ్ పనులు చేయుట		రూ.25,000/-
9.	కరెంటు సామాన్లు సరఫరా చేయుట		రూ.10,000/-
10.	ప్లంబింగ్ సామాన్లు సరఫరా చేయుట		రూ.20,000/-
11.	పాలు, పెరుగు, సరఫరా చేయుట		రూ.50,000/-
12.	పారిశుద్ధ్య సామాగ్రి సరఫరా చేయుట		రూ.50,000/-

షరతులు

వ.నెం.1 నుండి 6 లైసెన్సులకు సీల్డు టెండరు, బహిరంగవేలంపాటలో ఎందులో ఎక్కువ మొత్తం లభిస్తే సదరు మొత్తమును వ.నెం.7నుండి 12 వరకు గల లైసెన్సులకు సీల్డు టెండర్ లభించిన తక్కువ మొత్తమును ఖరారు చేయబడును. టెండరు షెడ్యూలు తేది. 15-02-2023 నుండి తేది. 24-02-2023 ఉ॥ గం.10.00ల వరకు రూ. 1000/-లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు, షరతులు కార్యాలయ పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

సం/- చెన్ను తిరుపాల్‌రెడ్డి, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి	సం/- కె.జనార్ధన్‌రెడ్డి, సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారి

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

EDUCATION

ADMISSIONS
■10th/ Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS,MA,M.Com,M.Sc, MCA, MBA, MLIS, Dip,B.Tech,M.Tech, M.Phil, Ph.D, BNYS,BPT పూర్తి చేసుకోవచ్చు. 9030030125. [T-1989]

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-1986]

HOME TUTIONS
■1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-21659]

REAL ESTATE
■జన చైతన్య, పార్థసారథి,అపోలో,ఆదిత్య, ఎం.జి బ్రదర్స్, సహజ సింధు, ధనలక్ష్మీపురం, కాకుపల్లి, మాదరాజు గూడూరు, బ్రహ్మదేవి ఏరియాలలో లే అవుట్‌లలోప్లాట్లుఅమ్ముదలచిన. 94946 47066. [NA-21634]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-5288]

■నెల్లూరు, మాగుంటలేఅవుట్, కింగ్స్‌కోర్ట్, రామలింగాపురం, శ్రీహరినగర్, సరస్వతినగర్, ఇస్కాన్ సిటీ, లెక్చరర్స్‌కాలనీ ఏరియాలలో కమర్షియల్ మరియు ఇళ్ల ప్లాట్లు, నగరంలో పెద్ద ప్రాపర్టీలు కొన, అమ్ముదలచినవారు సంప్ర: 8989141489. [NA-10433]

FLAT FOR SALE
■నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లే అవుట్ Near LLF స్కూల్ Sai Sloka అపార్ట్‌మెంట్ నందు 3బెడ్ రూమ్ (1500Sft) కలిగిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.వివరములకు సంప్రదించండి: 99050 50557. [NA-21724]

■నెల్లూరు పొదలకూరురోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబాగుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది.3BHK,2BHK FlatsSales కు గలవు.మార్చి2023కుOpeningఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 94402 76429, 72076 10944. [NA-21689]

FOR SALE
■10000 Sft Commercial Building for Sale Contact: 8121738055 [HA-754]

■Newly Constructed 2BHK Flats for sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601 [WB-51955]

■నెల్లూరు, కొండాయపాళెం మెయిన్‌రోడ్, స్నేహ నగర్‌ప్రక్కన,16అం॥ల కమర్షియల్ స్థలంలో ఈస్ట్ /వెస్ట్ రెండు రోడ్లు ఫేసింగ్ కలిగి 26వేలు బాడుగ వచ్చు షాపులు అమ్మబడును. 86888 80055. [NA-10449]

HOUSE FOR SALE
■నెల్లూరుసిటీ లీలామహల్ థియేటర్ వెనుక రజక వీధిలో 8అం॥ వెస్ట్‌ఫేస్ ఓల్డ్ ఇండిపెండెంట్ హౌస్ స్థలం రేటు కన్న తక్కువ (26లక్షలు)అమ్మబడును.సెల్: 81793 13362. [NA-792489]

■నెల్లూరు RKపురం, NTRహైవే సర్కిల్ దగ్గర ఉత్తర దిక్కు, 15 1/2 అంకణముల స్థలంలో G+2, 40 అంకణముల కట్టుబడి గల ఇల్లు అమ్మబడును. సంప్ర: 89190 20869. [NA-787846]

■ధనలక్ష్మీపురం,NUDAఅప్రూవ్డ్‌లేఅవుట్,బాలాజీ స్మార్ట్‌సిటీలో,పడమర దిక్కు, 40అ॥రోడ్డు, కార్ పార్కింగ్ వసతి కలిగిన 20 1/2 అం॥ కొత్త కట్టుబడి ఇల్లు అమ్మబడును. 89190 20869. [NA-787845]

■నరుకూరు సెంటర్‌కు అతి దగ్గరలో కౌస్తుభం ఎస్టేట్ గోల్డ్ (గేటెడ్ కమ్యూనిటీ) నందు అన్ని వసతులు గల తూర్పు, పడమర ఇళ్ళు అమ్మబడును. సంప్ర: 98483 35441, 94933 55114. [NA-5332]

■TP గూడూరు మండలం, పోట్లపూడి గ్రామంలో బస్‌స్టాప్‌ప్రక్కన, చిట్టిపోయిన చిన్నమ్మ మిద్దె ఇల్లు అమ్మబడును. (30అం॥ స్థలంలో 12అం॥ ఇల్లు). సంప్రదించండి: 9676955050, 9701213022. [NA-5085]

LAND FOR SALE
■నెల్లూరు కోనసీమ జగదేవిపేటలో 40సెంట్లు టెంకాయతోపు గెస్ట్‌హౌస్‌తోపాటు అమ్మబడును. సంప్రదించండి: 70362 31356. [NA-21717]

■సూళ్ళూరుపేట నేషనల్ హైవే-5 ఆనుకొని Opp. తారకరామ Textile Park ఎంట్రెన్స్‌కు చేరువలో సత్యంజీ నగర్ అప్రూవ్డ్ లే అవుట్ నందు 50 అం॥ కమర్షియల్ ప్లాటు (Car Home ప్రక్కన) అమ్మకానికి కలదు. సంప్ర:9884632183,7358703743. [NA-5343]

■పొదలకూరు మండలం, నేదురుపల్లి గ్రామం సచివాలయం ఎదురుగా తూర్పు, పడమర, ఉత్తరం తారు రోడ్డులు కలిగిన 7 ఎకరములు వ్యవసాయ పొలం అమ్మబడును. సంప్రదించండి: 90301 44544, 93469 42484. [NA-1526]

PLOTS FOR SALE
కేసీఆర్ వాసవి కాలనీ
భారతదేశంలోని ఏకైక వైశ్య కాలనీ, MRO ఆఫీస్ ఎదురుగా, రాము హోటల్ లేన్, రామమూర్తిపేట, కావలి, నెల్లూరు జిల్లా ప్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి సంప్రదించండి కేసీఆర్ రెడ్డి
మొబైల్ నెం.9298752705

PLOT FOR SALE
■నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 8కి.మీ దూరంలో నరుకూరుసెంటర్ అతిసమీపంలో,పూర్తి డెవలెప్మెంట్ తో అంకణం 60 వేలకే ప్లాట్లు అమ్మబడును. సెల్: 6281411178, 9121452347. [NA-10460]

■నెల్లూరురూరల్,ధనలక్ష్మీపురం, కాకుపల్లి, బుచ్చిలో 20,25,30 అం॥ల నుడా అప్రూవ్ ప్లాట్లు అం॥ 78వేల నుండి 1లక్ష85వేలు. 40,50,60 సిమెంట్‌రోడ్స్,బ్యాంక్‌లోనుకలదు.9966731116. [NA-10457]

■నెల్లూరు, కాకుపల్లి జొన్నవాడరోడ్, 6వమైలు, NTRనగర్ హైవే, కావేరినగర్‌లలో అంకణం 45వేల నుండి 3లక్షల వరకు ప్లాట్లు బ్యాంక్ లోనుతోఅమ్మబడును. సంప్ర: 90147 85919. [NA-10458]

■దొడ్లడైరీ దగ్గర 25,27అం॥ DTCP ప్లాట్లు అం॥ 36వేలు మాత్రమే. & NTR నగర్ హైవేకి దగ్గర్లో అం॥ 40వేలకే 33అం॥ DTCP ప్లాట్లు. (నో మీడియేషన్). సంప్రదించండి: 98493 90606. [NA-21701]

■హరనాథపురం గ్యాస్ గోడౌన్ వెనుక ప్లాట్ నెం-27 అమ్మబడును ఒక అంకణము రూ. 5లక్షలు (నో బ్రోకర్స్). వివరములకు సంప్రదించండి: 96184 77513. [NA-1472]

■మూలాపేట దగ్గర గల శివగిరికాలనీ నందు తూర్పు ఫేసింగ్ కలిగిన 31అం॥ల స్థలం అమ్మబడును.1అంకణం 250000/- వివరములకు సంప్రదించండి: 80995 80581. [NA-21722]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో NUDA లే అవుట్ నందు 25అం॥లు ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21650]

■బుచ్చిదగ్గర బాంబే మెయిన్‌రోడ్‌లో భవిష్యనిధి లే అవుట్ నందు తూర్పు ఫేసింగ్ కలిగిన 36అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21661]

■కోవూరులో కమర్షియల్ బిట్ సుమారు 72 అం॥ల హైవే బిట్ రెండు వైపులా రైట్స్. అంకణము రేట్ 1లక్ష85వేలు కావలసినవారు ఈ నెంబరుకు సంప్ర: 94407 11011. (నో బ్రోకర్స్). [NA-21688]

■నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం,మహాలక్ష్మీగుడివీధిలో 20అం॥లు పడమర వాకిలి గల ఖాళీ స్థలం అమ్మబడును. 1అం॥రూ. 2,50,000/- మాత్రమే. సంప్ర.91774 79509. [NA-21686]

■నెల్లూరు టౌన్ నేతాజీ నగర్ 2వ వీధిలో 30అంకణముల 139A, 139B ప్లాట్లు అమ్మబడును. సంప్రదించండి: 91608 51777. [NA-5296]

■నెల్లూరు టౌన్‌కార్పొరేషన్ పరిధి నారాయణరెడ్డిపేటలో NUDA అప్రూవ్ గల శ్రీసాయి బృందావనం గార్డెన్స్ లే అవుట్ నందు 20, 25 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. 83096 73242. [NA-21692]

■కావలి పట్టణంలోని బృందావన కాలని అనుకొని మెయిన్ రోడ్‌కు అతి సమీపంలో 48'x50' కొలతలతో 33 అంకణముల ఖాళీ స్థలం అమ్మకంనకు కలదు ఫోన్ 9246555155. [HA-28811]

■హైదరాబాద్, ఇబ్రహీంపట్నం-జనహర్ష డ్రీమ్ సిటీ- 1 & 2లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793508]

RE-WANTED
■పొదలకూరు నందు (నెల్లూరుజిల్లా) 24×7 మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ నిర్మించుటకు అనువైన హాస్పిటల్ కాని భవనము కాని కావలెను. సంప్రదించండి: CEO, AIMS Hospital, Nellore. Cell: 94405 83423, 82971 28457. [NA-5347]

TO-LET
■2 BHK, Near Saibaba Temple, Mini Bypass Road, BV Nagar, Contact: 9866303652 [HA-9246]

■Shed for Rent 8500 Sft Site 3000 Sft Shed, 100 HP Power (APIIC Kakuturu, Industrial Area). Contact : 9246435789. [C-781371]

■TO-LET (For Commercial Purpose) నెల్లూరు.చిల్డ్రన్స్‌పార్కు మెయిన్ రోడ్‌లో 3వ ఫ్లోర్ (1300Sqft), కెనరాబ్యాంక్ పైన అన్ని ఆఫీసులకు అనుకూలమైనది బాడుగకు. 9392829709. [NA-11366]

■తూర్పుఫేస్ 2బెడ్‌రూమ్స్, 1స్టడీ రూమ్ ఇండిపెండెంట్ (గ్రౌండ్ ఫ్లోర్, కారుపార్కింగ్ ఇల్లు. జీతం: 15000/-. మెడికల్ కాలేజి ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు. సంప్ర: 96181 15733. [NA-21721]

■డా॥ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె, మిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-793047]

డాక్యుమెంటు పోయినది
నెల్లూరు సుధాకర్‌రెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి పొట్టెంపాడు గ్రామం, ముత్తుకూరు(మం), SPSR నెల్లూరుజిల్లా. అను నాకు చెందిన పొలం తాలూకు ఒరిజినల్ డాక్యుమెంటు నెం: 735/2015 ముత్తుకూరులో జెరాక్స్ నిమిత్తం వెలుతుండగా పోయినది. దొరికిన వారు పై అడ్రసుకు తెలియజేయగలరు.

■వేదాయపాలెంసెంటర్, మెయిన్ రోడ్, ఈస్ట్ ఫేసింగ్, 2 BHK హౌస్, కోచింగ్ సెంటర్/ఆఫీస్/గోడౌన్ షాప్స్ (1/2) అద్దెకు ఇవ్వబడును ఫోన్: 8500129223. [WB-52592]

SERVICES
■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5072]

■బియ్యం: స్వచ్ఛమైన కల్తీలేని పెద్ద జిలకర మసూరి, Sortex రైస్ 1 కే.జి రూ.42/-. కర్నూలు సోనా మసూరి, NDL సోనా, చీరాల సన్నాలు, Sortex(పాతవి) & సింగిల్ పాలిష్ బియ్యం లభించును. డోర్ డెలివరి సౌకర్యం కలదు. సంప్ర: విజయ దుర్గా రైస్ మిల్.RSR స్కూల్ ఎదురు వీధి, SHపేట, నెల్లూరు. సెల్: 88857 35535, 83320 38889. [NA-2400]

ASTROLOGY
■ప్రకాశం జిల్లా, జరుగుమల్లి(మం), నర్సింగోలు గ్రామం నందు 18-02-23 మహాశివరాత్రితో కూడిన శని త్రయోదశి పర్వదినాన ప్రత్యేక లింగరూప శనిభగవానునికి జరుగు తైలాభిషేకములో పాల్గొనుటకు భక్తులు తరలిరండి. ✆ 9912858165, 9000434016 [G-1133]

BUSINESS OFFER
■Invest in Trading with small amount and get daily returns, 100% security. Ph: 8317689472 [H-787438]

■మంచి ఆదాయంతో పాటుగా గుర్తింపు, గౌరవము మరియు Work Satisfaction కోసం వెతుకుతున్న ఉత్సాహవంతులకి ఒక చక్కని అవకాశం. సంప్ర: 9032707715. [T-1934]

■పర్మినెంట్ బిజినెస్ పార్ట్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786676]

RHEUMATOLOGY
■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-753]

MARRIAGE SERVICE
■రెడ్డి పెళ్ళి సంబంధాలు, ముస్లిము పెళ్ళి సంబంధాలు NRI,Doctors,Software,Govt ఉద్యోగులు కొరకు, రెండవ పెళ్ళి ముస్లిము మరియు రెడ్డి కొరకు సంప్ర: 95503 43757, 94409 34995. [NA-5292]

OLD AGE HOME
■నిర్మలా ఓల్డ్ ఏజ్ హోం, రిటైర్డ్ ఉద్యోగులకు, పెద్దలకు, ఫిజియో థెరపి వారికి వసతి. మంచాన ఉన్న వారికి ఆయాల సేవలు, డయాబెటీస్ నియంత్రణకై మిల్లెట్స్‌తో కూడిన డైట్ ప్లాన్ మా ప్రత్యేకత. సెల్: 63014 25625. [NA-10462]

TOURS & TRAVELS
■గంగపుష్కరాలకుACబస్సుయాత్ర:ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోనిపుణ్యక్షేత్రాలుచూచుటకుతే.12.4.23, 15రో॥9నైట్‌హాల్ట్స్,భో+రూంతో సహా1టి॥ రూ. 22,500/-.మహాశివరాత్రికి శ్రీశైలం మహానంది యాగంటి 3రో॥ బస్ టి॥+భో+రూం సహా టి 18 రూ.4500,తే.17.2.23.బొబ్బలశేషయ్య.9866527640. [NA-2381]

WANTED
■Wanted Teachers (F) with Min2Years Experience to Teach 1 to 10th Classes. Contact 93923 31472. [NA-11367]

■Wanted DTP Computer Operator, Telugu and English Full / Part Time. Contact 94924 65627. [NA-5089]

■TradeInn Company Wanted Female Computer Operators For Trading Purpose. Qlf: B.Tech. Salary: 20K. Timming: 8.30am to 4PM.Contact: 91006 99446. [NA-5345]

■Wanted Exp.Lady Telecallers For Engg-College Admissions. Qlf: B.Tech or Any Degree. Good Salary+ Incentives. Contact: 82470 34125, 93465 88272. [NA-21712]

■Wanted Telecallers(F), Marketing Executive, Anchor(F), Office Incharge(F), Photo shop Designer, DTP Operators, PRO's. Qlf: Any Degree. Contact: Care Dental Building, Pogathota, Nellore. Ph: 91602 00300. [NA-10461]

■Wanted MBA Candidate with good communication skills, having 1 year Exp. in Marketing (Construction Products is preferable or any other domain) Attractive salary with good Incentives. work Location:Nellore.Contact:9963004499. [NA-559]

■AIMS Super Speciality Hospital, Nellore Requires (1)Pharmacy Incharge-Salary:20K & Above (2) Marketing Associates (Male/Female) M.B.A with good Communication Skills, Pleasing personality & Convincing Capabilities.Salary 20K & above. (3)Technicians (MRI / CT / X-Ray) (4) Nursing Staff(GNM/B.Sc.,) (5) Receptionists / Computer Operator Attractive Salary with other perks. walk in interviews. Contact: 94405 83423, 82971 28457. [NA-5348]

■నెల్లూరు అయ్యప్పగుడి సెంటర్ నందు ఇంట్లో పని చేయుటకు మహిళ కావలెను. వివరములకు సంప్రదించండి:78160 35118. [NA-5346]

■నెల్లూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ మరియు హోటల్‌కు టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ఎగ్జిక్యూటివ్స్, హోటల్‌స్టాఫ్(M/F) కావలెను. సంప్రదించండి: 96666 46659. [NA-1216383]

■ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర॥ 6301728311 [G-781805]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781806]

■NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]

■శుభలక్ష్మీ పసుపు పొడి వారికి పని చేయుటకు కలెక్షన్ / ఆర్డర్స్ కోసం 3 జెంట్స్/ లేడీస్ కావలెను. పోతిరెడ్డిపాళెం. వివరములకు సంప్రదించండి: 9247888909. [N-1226105]

■రియల్ ఎస్టేట్ ఆఫీసులో పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన లేడీ టెలికాలర్, సైట్ఇన్‌ఛార్జ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్. సంప్ర: 77807 68740. [NA-21725]

■నెల్లూరు,బోసుబొమ్మదగ్గరగలRKTపెట్రోలు బంకులో నైట్/24గంటలడ్యూటీకి యువకులు, డే డ్యూటీకి యువతి / యువకులు కావలెను. సంప్రదించండి:9550189885,9908299973. [NA-5344]

■ఫోటో స్టూడియో (నెల్లూరు)లో పని చేయుటకు ఫోటోషాప్‌లోఅనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరములకు సంప్రదించండి: 94945 47487, 93476 37765. [NA-1525]

■హెల్పర్స్ కావలెను: రాజ్ రిఫ్రిజిరేషన్స్ బోసుబొమ్మ దగ్గర, సుబేదారుపేట నందు పని చేయుటకు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. సంప్ర॥ 98666 72833. [NA-546]

■నెల్లూరు,హరనాథపురం మెయిన్‌రోడ్‌లో AMR. పెట్రోల్ బంకు నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 12,000/-. సంప్ర: 89852 64143, 94947 97343. [NA-5340]

■శ్రీ వ్యూవేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెంగేట్ ఎదురువీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి:8885567277, 8985048177. [NA-5321]

■KTMబైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కు సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర. వేదాయపాళెం – నెల్లూరు. 70135 69269. [NA-1466]

■NGK Food Products నందు పర్మినెంట్‌గా పనిచేయుటకు ఆటో డ్రైవర్స్, సేల్స్‌మెన్‌లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15000+భోజనం. సంప్రదించండి: 7093762174, 9533302084. [N-1226107]

■నెల్లూరు,మినిబైపాస్‌రోడ్డు,TDPఆఫీస్ ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో పని చేయుటకు పంపుబాయ్స్/గర్ల్స్‌కావలెను. జీతం: 12,000. సంప్రదించండి:8919923469,83418 28889. [NA-21716]

■స్కూల్‌లోనేఉండిపని చేయుటకు ఆయా (భార్య, భర్త)కావలెను. ఫ్రీరూం కలదు. శ్రీ బాలాజీ విద్యా మందిర్,నరుకూరు(గ్రామం,టి.పి.గూడూరు(మం) ,నెల్లూరు జిల్లా. సంప్రదించండి: 88858 62960. [NA-21718]

■ఇక్కడ వర్క్ చేయుటకు కంప్యూటర్‌లో అనుభవం ఉన్న వాళ్ళు పార్ట్ / ఫుల్ టైం వర్క్స్ కావలెను.అడ్రస్: చాకలి స్ట్రీట్, VRC సెంటర్ నెల్లూరు. 91606 06272, 86395 25712. [NA-21676]

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-21710]

■నెల్లూరు టౌన్‌లోని మా ఆఫీసు నందు జాబ్ చేయుటకు Tally లో అనుభవం కల్గిన లేడీ అకౌంటెంట్ వెంటనే కావలెను. వివరములకు సంప్రదించండి: 96188 74050. [NA-21678]

■Ultimate Systems నందు CCTV Work చేయుటకు ITI Electrical Persons కావలెను. LadyComputerOpearatorకావలెను.Nellore. సంప్రదించండి:8019200003, 9441962283. [NA-83]

■సెక్యూరిటిగార్డ్స్ కావలెను. 12గం॥లు డ్యూటీ. జీతం:13000/-, 30సం॥ల నుండి 55సం॥లోపు వయస్సు గల వారు వివరములకు సంప్రదించండి: 72880 04466. [NA-11226]

■Kakshyaniరియల్‌ఎస్టేట్‌కంపెనీలోమార్కెటింగ్ చేయుటకుమార్కెటింగ్ఎగ్జిక్యూటివ్స్,మార్కెటింగ్ మేనేజర్స్(M/F)కావలెను.జీతం+ఇన్సెంటివ్స్ కలదు. సంప్రదించండి: 8008676582, 8885261788. [NA-21711]

■మాఆఫీసులో పనిచేయుటకు మహిళాఅభ్యర్థులు కావలెను. జీతం నెలకు రూ. 10వేలు. సంప్రదించండి: D.P.ఎంటర్ ప్రైజస్ మాగుంట లే అవుట్, నెల్లూరు. సెల్: 74162 30509. [NA-10456]

■నెల్లూరు పొగతోటలోని శ్రీనివాస డెంటల్ క్లినిక్ నందు పని చేయుటకు లేడి అసిస్టెంట్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 92464 34369, 92464 35369. [NA-5339]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-373]

■వెంటనే కావలెను. మేనేజర్లు – 2, PRO-1, పర్సనల్ అసిస్టెంట్స్ -2, డ్రైవర్లు -2, వంట మనిషి-2 (M-1, F-1), పని మనుషులు -2 ✆ : 76800 32459 [R-4998]

■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: ✆ 7093572711, 9959454050 [B-786675]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr. Q.5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd, 7993583999 [HA-965]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr. Q.5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd, 7993583999 [HA-965]

■త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K , Ph: 9848597888. [H-786834]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

■నెల్లూరు,ఒంగోలు మరియు తిరుపతి Eicher Generators నందు సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను.అర్హత: ఐ.టి.ఐ, డిప్లమో. బయోడేటా వివరములు vnnpowersolutions @gmail.com కు పంపగలరు. [NA-5330]

■లేడీనర్సులు : మా హాస్పిటల్ నందు పని చేయుటకు కావలెను. అర్హత: GNM/B.Sc నర్సింగ్. 1సం॥అనుభవం.Contact:డా॥ అండాల్‌భాస్కర్, పొగతోట,యస్2 సినిమాహాలు ఎదుట, నెల్లూరు. సంప్రదించండి.0861-2328911,99088 54316. [NA-2404]

■నెల్లూరు నగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన మార్కెటింగ్ స్టాఫ్-5 మంది, అకౌంటెంట్స్- 5 మంది కావలెను. అభ్యర్థులు పూర్తిబయోడేటా, ఆధార్‌కార్డు మరియు పాన్‌కార్డు జెరాక్స్ కాపీలతో సంప్రదించగలరు. సెల్: 94942 88807. [NA-21714]

■1. నెల్లూరుసిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40సం॥లలోపు (జంట్స్) స్టాఫ్ కావలెను. 2. స్టాఫ్ అసిస్టెంట్స్-10మంది 3.మార్కెటింగ్ స్టాఫ్ - 15మంది, 4.ఆడిటర్ ఆఫీసునందు పనిచేసేఅకౌంటెంట్స్- 5 మంది. వివరములకు సంప్రదించండి: 94942 88807. [NA-21713]

■డ్రైవర్ HCV లైసెన్స్ మరియు మంచి అనుభవము కలవారు ప్రముఖ వాణిజ్య సంస్థ సిబ్బంది బస్సును నడుపుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF, ESI, మరియు బోనస్. సంప్ర: 9347695489. [HA-70666]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.